క్లుప్తంగా

నేడు గిరిజన సమస్యలపై ముఖాముఖి

సారవకోట: మండలంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై బొంతు జంక్షన్‌లో నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు సారవకోట మండల వైఎస్సార్‌సీపీ కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి ఐటీడీఏ పీఓ, వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నారు. ఈ మేరకు పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య గురువారం ఏర్పాట్లు పరిశీలించారు. స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, పార్టీ కార్యకర్తలకు సలహాలు, సూచనలిచ్చారు.

రూ.66,711 ఆర్థిక సాయం


ఆర్థికసాయం అందజేస్తున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు

నరసన్నపేట: మండలంలోని గొట్టిపల్లి కాలనీలో నివాసం ఉంటున్న సనపల బలుసు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆర్థిక స్తోమత లేక సరైన వైద్యం చేయించుకోలేకపోతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల కాళింగ సంక్షేమ సంఘం సభ్యులు దాతల నుంచి విరాళాలు సేకరించారు. రూ. 66,711లను బలుసు కుటుంబ సభ్యులకు సంఘం అధ్యక్షుడు పూర్ణారావు ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. విరాళాలు అందజేసిన దాతలకు పూర్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం ప్రతినిధులు ఎస్.శ్రీనివాసరావు, బమ్మిడి శ్రీరామ్మూర్తి, దానేటి గిరిధర్, వాసుదేవరావు, గోపాలరావు, ఎస్.కృష్ణారావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకుడు


చిరంజీవికి పార్టీ కండువా వేస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

సారవకోట: మండలంలోని బుడితి గ్రామానికి చెందిన ముంజేటి చిరంజీవి గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. సారవకోటలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో చిరంజీవికి పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. సర్పంచ్‌లు బాబూరావు, ఇప్పి షణ్ముఖరావు, పార్టీ నాయకులు నక్క తులసీదాస్, నిక్కు రాజశేఖర్, మెండ రామకృష్ణ, యాళ్ల శ్యామసుందరరావు, బొంగు కొండయ్య, సూరపు కోటేశ్వరరావు, అరియాపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

నదీతీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


కొమనాపల్లి వద్ద గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్ సత్యం

జలుమూరు: నవా తీర గ్రామాలైన కొమనాపల్లి, దొంపాక, అందవరం, రామకృష్ణాపురం, ఉప్పరపేట, గొల్లపేట తదితర గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ బి.సత్యం అన్నారు. కొమనాపల్లి వద్ద వంశధార నదిని ఎస్‌ఐ పి.పారినాయుడుతో కలిసి గురువారం పరిశీలించారు. ఒడిశాలో వర్షాలు కురవడంతో ప్రస్తుతం నదిలో ప్రవాహం అధికంగా ఉందన్నారు. ఇప్పటికే నదీ తీర గ్రామాల ప్రజలకు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని వీఆర్వోలతో హెచ్చరికలు జారీ చేశామన్నారు. వీఆర్వోలు కూడా స్థానికంగా ఉండి, అవసరమైన వారికి నిత్యావసర సరుకులు అందించేందుకు సిద్ధం చేశామన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ పాయింట్ ఏర్పాటు చేశామన్నారు. వీఆర్వోలు గోపి, విజయ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి


ఆర్డర్‌ను ఆమోదిస్తున్న ప్రజాప్రతినిధులు

సరుబుజ్జిలి: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని మండల ప్రత్యేకాహ్వానితుడు కె.వి.జి.సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు తెలిపారు. రూ. 60 లక్షల ఉపాధి హామీ నిధులతో నీటిపారుదల రంగంలో చేపట్టనున్న వర్క్ ఆర్డర్‌ను గురువారం ఆమోదించారు. పిల్ల కాలువల్లో రైతులకు అవసరమైన చోట్ల చెక్‌డ్యామ్‌లు, స్లూయిస్‌లు నిర్మించడం జరుగుతుందని ఉపాధి ఏపీఓ బొత్స పార్వతి తెలిపారు. ఈసీ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు


ఆమదాలవలస: పింఛన్లను పంపిణీ చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానవతావాది
- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఆమదాలవలస:

సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మానవతావాది అని, ప్రజల కష్టాలు తెలుసుకున్న వ్యక్తి అని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆమదాలవలస మండలం, మున్సిపాలిటీకి నూతనంగా మంజూరైన 566 పింఛన్లను అందజేశారు. ఆమదాలవలస నియోజకవర్గానికి సంబంధించి 1486 పింఛన్లు కొత్తగా మంజూరయ్యాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎవరైనా పింఛన్‌దారుడు చనిపోతే కొత్త పింఛన్ ఇచ్చేవారన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు వలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్, ఎంపీడీఓ వాసుదేవరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ, మండల సచివాలయాల కో ఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా సీఎం జగన్ పాలన

ఎల్.ఎన్.పేట: సంక్షేమానికి చిరునామాగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఎల్.ఎన్.పేట మండల కేంద్రంలో కొత్తగా మంజూరైన 248 వైఎస్సార్ భరోసా పింఛన్లను గురువారం పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సచివాలయ పరిపాలన, నవరత్నాల పథకాలు అమలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, చేతి వృత్తులు, కుల వృత్తుల వారు.. ఇలా అన్ని వర్గాల వారి సంక్షేమానికి అనేక పథకాలు సీఎం జగన్ అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, పార్టీ నాయకులు రెడ్డి రామారావు, పెనుమజ్జి విష్ణుమూర్తి, లుకలాపు సుధీర్, లోచర్ల మల్లేశ్వరావు, ముద్దాడ లక్ష్మణరావు, బలగ గోవిందరావు, కొల్ల లక్ష్మునాయుడు, రెడ్డి లక్ష్మణరావు, కొల్ల రాము, ఈగల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ విప్లవం ..

కొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ విప్లవం తీసుకువచ్చారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలానికి నూతనంగా మంజూరైన 397 పింఛన్లను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం తపిస్తూ పాలన సాగిస్తున్న సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో మరోసారి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు సారిపల్లి ప్రసాద్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, మండల పరిషత్ ఏఓ రాంబాబు, పార్టీ నాయకులు లోతుగెడ్డ తిరుపతిరావు, బూర్లె శ్రీనివాసరావు, గండివలస ఆనందరావు, కుంచాల రత్నాలు, గండివలస రత్నకుమారి, వనుము లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

259 మందికి పింఛన్లు పంపిణీ

హిరమండలం: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని 13 సచివాలయల పరిధిలో కొత్తగా మంజూరైన 259 పింఛన్లను ఎమ్మెల్యే రెడ్డిశాంతి పంపిణీ చేశారు. ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్లు పింపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి లబ్ధిదారులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.శైలజ, ఈఓపీఆర్డీ వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాలవెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, హిరమండలం సర్పంచ్ డి.సుందరమ్మ, ఉప సర్పంచ్ వి.బాలరాజు, మండల కో ఆప్షన్ సభ్యుడు విష్ణుప్రసాద్ పండా, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


హిరమండలం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డిశాంతి

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


సారవకోట: సత్రాం గ్రామంలో లబ్ధిదారులకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

సారవకోట:

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని కేశవలస సచివాలయ పరిధిలోని సత్రాం, గొల్లపేట, కొంచాడపేట గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు తంగి రమణ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గ్రామస్థాయిలో సంక్షేమ పథకాలు పొందేందుకు వీలుగా సచివాలయ వ్యవస్థను రూపొందించినట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సర్పంచ్ కొండాల బాబూరావు, శంకరబాబు, బాడాన కృష్ణారావు, సాగిపల్లి దండాశి, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, పార్టీ నాయకులు నక్క తులసీదాస్, రావాడ శ్రీనివాసరావు, నిక్కు రాజశేఖర్, యాళ్ల శ్యామసుందరరావు, మెండ రామకృష్ణ, రావాడ భాస్కరరావు, రెడ్డి పాపయ్య, పొన్నాన మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు కేశవలసలో..

మండలంలోని కేశవలస పంచాయతీలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ ఆర్.రాంబాబు గురువారం తెలిపారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరుకావాలని కోరారు.


పొందూరు: పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ప్రజాప్రయోజనాలకే గడపగడపకు మన ప్రభుత్వం

పొందూరు: గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని వీఆర్ గూడెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బండారు జైప్రతాప్, వండాన సూరపు నాయుడు, పొందూరు పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు, సువ్వారి అప్పలనాయుడు, పేడాడ రాములు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బందికి యూనిఫాం పంపిణీ


యూనిఫాంలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం మంజూరు చేసిన యూనిఫాంలు, చిన్నారులు కోసం వేయింగ్ మిషన్లను మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నిరకాల మౌలిక సదుపాయలు ప్రభుత్వం కల్పించిందన్నారు. కేంద్రాలకు వస్తున్న చిన్నారులకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. చిన్నారుల ఆరోగ్య బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. సీడీపీఓ విమలకుమారి, సూపర్‌వైజర్ శాంతికుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు భాగ్యవతి, పీఏసీఎస్ చైర్మన్ సూర్యనారాయ ణ, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు వనుము లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం


పింఛన్లు పంపిణీ చేస్తున్న చిరంజీవినాగ్

సరుబుజ్జిలి: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలానికి నూతనంగా మంజూరైన 108 సామాజిక పింఛన్లు గురువారం మండల కేంద్రంలో పంపిణీ చేశారు. ప్రజాసంక్షేమానికి పెద్దపీటవేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, పార్టీ కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాన్న రాము, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మూడడ్ల రమణ, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కావిలాపు చంద్రశేఖర్, సచివాలయం కన్వీనర్ అత్తులూరి రవికాంత్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వరరావు, స్థానిక సర్పంచ్ చాందిని వెంకటసూర్య పాల్గొన్నారు.

289 మందికి కంటి పరీక్షలు

మెళియాపుట్టి: మండలంలోని చాపర జిల్లా పరిషత్ పాఠశాలలోని 289 విద్యార్థులకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. 28 మంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించామని వైద్యులు దివాకర్ తెలిపారు. అవసరమైనవారికి కళ్లద్దాలు, మందులు అందజేస్తామన్నారు. ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తాత్కాలిక వంతెన నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

జలుమూరు: ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందవరం పంచాయతీ ఉప్పరపేట వద్ద మబగాం ఓపెన్ హెడ్ కాలవపై తాత్కలిక వంతెన నిర్మాణం నాణ్యతతో పూర్తిచేయాలని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు, బీసీ జోనల్ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. తాత్కలిక వంతెన నిర్మాణానికి గురువారం శంకుస్థాన చేసి మాట్లాడారు. ప్రస్తుతం వంతెన శిథిలావస్థకు చేరడంతో తాత్కలిక పనులు రూ.నాలుగు లక్షలతో చేసి శాశ్వత రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ చొరవతో నిధులు మంజూరు చేసి, పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, అల్లాడ సొసైటీ అధ్యక్షుడు కనుసు సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు కనుసు సీతారాం, సలహాదారు పైడి విఠలరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు రేగాన శ్యామ్, ఆదిబాబు, పి.తవిటినాయుడు, ఎన్.గోవిందరావు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో వసతులపై ఆరా


జగనన్న కాలనీని పరిశీలిస్తున్న మహ్మద్ దివాన్ మొయిద్దీన్

జలుమూరు: మండల పరిధిలోని చల్లవానిపేట–లింగాలవలస జగనన్న కాలనీలోని ఇళ్లు త్వరలో ప్రారంభం కానునన్న నేపథ్యంలో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించి, పనులు త్వరితిగతిన పూర్తిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి బి.మహ్మద్ దివాన్ మొయిద్దీన్ అన్నారు. గురువారం కాలనీ పనులు పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. విద్యుత్, తాగునీరు, రోడ్లు తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. ఇక్కడ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కాలనీకి సింహద్వారం పనులు, బీటీ రోడ్డుతోపాటు అనుబంధంగా ఉన్న లింక్ రోడ్లు కూడా వెంటనే పూర్తిచేయాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి కాలనీని ఆహ్లాదకరంగా రూపుదిద్దుకోవాలన్నారు. ఎంపీపీ వాన గోపి, పీడీ నక్క గణపతిరావు, ఈఈ అప్పారావు, డీఈ రామ్మూర్తి, ఏఈ గోపీకృష్ణ, మండల సలహాదారు పైడి విఠలరావు, వ్యవసాయ మండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు, చల్లవానిపేట సొసైటీ అధ్యక్షుడు రాజప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పి.విజయ్ పాల్గన్నారు.

రహదారి పనులు ప్రారంభం

హిరమండలం: మేజర్ పంచాయతీ హిరమండలం–నౌగూడ సమీపంలో అలికాం–బత్తిలి ప్రధాన రహదారి మరమ్మతులకు గురైంది. రహదారి దుస్థితిని స్థానికులు ఎమ్మెల్యే రెడ్డి శాంతి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడి రూ.8 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఏబీ రహదారి మరమ్మతు పనులను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యేను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఏఈ కిరణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, హిరమండలం సర్పంచ్ డి.సుందరమ్మ, ఉప సర్పంచ్ బాలరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని, సచివాలయం ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండల కేంద్రంలోని అంతరాబ గ్రామంలో పాతపట్నం–2 గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఎం.కరుణాకరరావు, ఎంపీడీఓ పి.జయంత్ ప్రసాద్, ఏఓ బి.రవికుమార్, మండల ఇంజినీర్ ప్రసాద్, ఈఓ కుర్మారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామ్‌సుందరరావు, పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు కె.అర్జునుడు, ఎం.తాతయ్య, వైస్ ఎంపీపీ ఎస్.ప్రదీప్, ఎం.చంద్రయ్య, పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు జి.అప్పన్న, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత

మెళియాపుట్టి: మండల కేంద్రంలోని రెల్లివీధికి చెందిన నాగవంశం కిశోర్ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందారు. మృతుని భార్య దేవికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ.10 వేలు గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు. మిగిలిన రూ.90వేల ఖాతాలో జమ అవుతాయన్నారు. కోఆప్షన్ సభ్యుడు భాస్కరదాస్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పోలాకి జయమునిరావు, మీసాల రామచంద్ర, కార్యదర్శి ఎర్రయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంతో ప్రయోజనం

సరుబుజ్జిలి: ప్రకృతి సేద్యం వల్ల అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా ప్రకృతి వ్యవసాయ అడిషనల్ డీపీఎం ధనుంజయరావు తెలిపారు. మండలంలో పాలవలస సచివాలయం పరిధిలో ప్రకృతి సేద్యం వల్ల కలుగు ప్రయోజనాలు గురించి గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. రావివలస, పాలవలస సర్పంచ్‌లు వండాన కృష్ణ, గజ్జన మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

భోజనం ఇలాగే ఉంటుందా?


వంటలను పరిశీలిస్తున్న తహసీల్దార్ సరోజిని

మెళియాపుట్టి: మండలంలోని భరణికోట గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను తహసీల్దార్ సరోజిని గురువారం సందర్శించారు. విద్యార్థుల కోసం వంటలను రుచి చేశారు. రసం నీరులా.. పప్పు, కూరలు నాణ్యత లేకుండా ఉండటంతో వార్డెన్ గాయత్రి, హెచ్‌ఎం దాలినాయుడుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. విద్యార్థులకు అడగగా రోజూ ఇదేవిధంగా భోజనాలు ఉంటాయని పలువురు తెలియజేశారు. తీరుమార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరుగుదొడ్లు, తాగునీటి ప్లాంట్, వంటగది, పాఠశాల పరిసరాలు పరిశీలించారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత


కనకరాజుకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్

నరసన్నపేట: స్థానిక మఠంవీధికి ఎర్రగుళ్ల కనకరాజుకు వృద్ధాప్య పింఛన్ మంజూరైంది. కనకరాజు శ్రీకాకుళం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కొత్తగా మంజూరైన పింఛన్ సకాలంలో అందించాలనే ఉద్దేశంతో గ్రామ వలంటీర్ గొలివి రోహిత్ గురువారం సాయంత్రం ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేశారు. కనకరాజు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు గనగళ్ల శ్రీను ఉన్నారు.